# మోసపూరిత కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

- కాంగ్రెసోళ్ల మాయ మాటలు నమ్మితే గోసపడుతాం
- మంచిర్యాల గడ్డపై ఎగిరేది గులాబీ జెండానే..
- మంచిర్యాల బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు
- గూడెం, కన్నేపల్లిలో ఇంటింటా ప్రచారం



దండేపల్లి : కన్నేపల్లిలో దివాకర్‌రావుకు స్వాగతం పలుకుతున్న మహిళలు.

దండేపల్లి, నవంబర్ 23 : మోసపూరిత వాగ్దానాలతో మీ ముందుకు వస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని మంచిర్యాల ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి నడిపెల్లి దివాకర్‌రావు పిలుపునిచ్చారు. దండేపల్లి మండలంలోని కన్నేపల్లి, గూడెం గ్రామాల్లో గురువారం ఇంటింటా తిరుగుతూ ప్రచారం చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఎన్నికలకు ముందు మోసపూరిత కుట్రలతో ప్రజల ముందుకు వస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఓటుతో తగిన బుద్ధి చెప్పాలన్నారు. ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత బీఆర్ఎస్ సర్కారుదేనన్నారు. సంక్షేమ పథకాలతో పాటు గ్రామాలను కూడా అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామన్నారు. మరోసారి మీరు ఆశీర్వదిస్తే గ్యాస్ సిలిండర్ రూ.400కే ఇస్తామని, గృహలక్ష్మి పథకం కింద నిరుపేదలకు ప్రతి నెలా రూ.3 వేల పింఛన్ అందిస్తామన్నారు. ఎన్నికల ముందు కల్లబొల్లి మాటలు చెప్పే నాయకులను చూసి మోసపోవద్దన్నారు. కాంగ్రెస్ గెలిస్తే ఉన్న కరెంటు పోతుందన్నారు. 3 గంటల కరెంటు అంటున్న కాంగ్రెస్‌ను తరిమి కొట్టాలన్నారు. నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీఎమ్మెస్ చైర్మన్ తిప్పని లింగయ్య, నడిపెల్లి ట్రస్ట్ చైర్మన్ విజిత్‌రావు, వైస్ ఎంపీపీ అనిల్, పీఏసీఎస్ చైర్మన్ కాసనగొట్టు లింగన్న, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చుంచు శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, యూత్ నాయకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌లో చేరికలు..**దండేపల్లి మండల కేంద్రానికి చెందిన పూసల సంఘ నాయకులు, రెబ్బెన్‌పెల్లి, కొర్విచెల్మ గ్రామాలకు చెందిన యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరగా విజిత్‌రావు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో డీసీఎమ్మెస్ చైర్మన్ తిప్పని లింగయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చుంచు శ్రీనివాస్, వైస్ ఎంపీపీ అనిల్, పీఏసీఎస్ చైర్మన్ కాసనగొట్టు లింగన్న ఆయా గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, నాయకులు ఉన్నారు.



హాజీపూర్ : టీకనపల్లెలో నాయకులను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

పాతమామిడిపెల్లిలో గురువారం రాత్రి ప్రచారం ర్యాలీ తీశారు. గ్రామస్తులతో సమావేశం నిర్వహించి బీఆర్ఎస్‌కే ఓటు వేయాలనికోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అనిల్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చుంచు శ్రీనివాస్, మాజీ ఎంపీపీ బండారి మల్లేశ్, స్థానిక, యూత్ నాయకులు పాల్గొన్నారు.

**వారానికోసారి వచ్చే వారు కావాలా...?**
**స్థానికంగా ఉండే నాయకుడు కావాలా..?**

హాజీపూర్, నవంబర్ 23 : వారసంత మాదిరిగా హైదరాబాద్ నుంచి వారానికోసారి వచ్చే నాయకులు కావా లా...? స్థానికంగా ఉండే నాయకుడు కావాలా..? అనే విషయాన్ని ప్రజలే ఆలోచించి, నిర్ణయించాలని మంచిర్యాల బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు అన్నారు. గురువారం మండలంలోని టీకన్నపల్లె గ్రామంలో ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెసోళ్లు గెలిచేది లేదు...సచ్చేది లేదు వాళ్లకు ఓటు వేస్తే ఆగమావుడు తప్పా వాళ్లు ఏమీ చేయరన్నారు. వారంలో ఐదు రోజులు హైదరాబాద్‌లో ఉండి శని, ఆది వారాలు ఇక్కడకు వచ్చే వారసంత నాయకులు కావాలా..? స్థానికంగా ఉండే నాయకుడు కావాలా ? నిర్ణయించుకోవాల్సింది ప్రజలేనన్నారు. అనంతరం గత రెండు రోజుల క్రితం బీజేపీలో చేరిన సర్పంచ్ రామటెంకి మల్లీశ్వరి తిరిగి బీఆర్ఎస్ పార్టీలో చేరగా ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ ప్రచారంలో ఎంపీపీ మందపెల్లి స్వర్ణలత-శ్రీనివాస్, వైస్ ఎంపీపీ బేతు రమ-రవి, సర్పంచ్ రామటెంకి మల్లీశ్వరి, ఎంపీటీసీ సోగాల సుజాత, మండల అధ్యక్షుడు మొగిలి శ్రీనివాస్, గ్రామ నాయకులు తవుడు కొమురయ్య, నాయకులు, కార్యకర్తలు, ప్రజలున్నారు.

**మంచిని కోరుకునే వారంతా కారుకే ఓటు వేయండి**
**- ఎమ్మెల్యే పెద్ద కుమారుడు రంజిత్‌రావు**

మంచిర్యాలటౌన్, నవంబర్ 23: మంచిర్యాలలో మంచిని కోరుకునేవారంతా బీఆర్ఎస్ అభ్యర్థి దివాకర్‌రావు కారుగుర్తుకే ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే పెద్ద కుమారుడు నడిపెల్లి రంజిత్‌కుమార్ కోరారు. గురువారం మంచిర్యాల పట్టణం పాతమంచిర్యాలలో ఆయన మున్సిపల్‌చైర్మన్ పెంట రాజయ్యతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ తన ప్రచారాన్ని సాగించారు. ఎమ్మెల్యే దివాకర్‌రావు నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషిచేశారని, నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ వారి కష్ట సుఖాల్లో పాలుపంచుకున్నారని అన్నారు. అన్ని ప్రాంతాల అభివృద్ధికి ఎంతో కృషిచేశారని, ఒకప్పటి మంచిర్యాలను, ఇప్పటి మంచిర్యాలను ఒకసారి సరిపోల్చుకోవాలన్నారు. మంచిర్యాలను ప్రశాంతంగా ఉంచేందుకు ఓటర్లు సరైన నిర్ణయం తీసుకోవాలని, ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులు ఎందుకు పోటీచేస్తున్నారో, వారు గెలిస్తే ఏం జరుగుతుందో ఒకసారి ఆలోచించాలన్నారు. ఎంతో అభివృద్ధి జరుగుతున్నా ఏమీ చేయలేదని మాట్లాడుతున్నారని, వారు కళ్లుండీ చూడలేని కబోదులని, వారి మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని, మరోసారి దివాకర్‌రావుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లు నిర్ణయం తీసుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు గురువయ్య, ఒడ్నాల రవీందర్, పానగంటి రాజలింగు, నెన్నెల నర్సయ్య, రమేశ్‌యాదవ్, పెంట ప్రదీప్, శెట్టి శ్రీనివాస్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

**లక్షెట్టిపేటలో..**

లక్షెట్టిపేట, నవంబర్ 23: దండేపల్లి మండలం రాజంపేట గ్రామానికి చెందిన సుమారు 40మంది యువకులు కారుకూరి సురేందర్ ఆధ్వర్యంలో గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి లక్షెట్టిపేటలో ఊత్కూర్ చౌరస్తాలో జరిగిన క్యాక్రమంలో నడిపల్లి విజిత్‌రావు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో డీసీఎమ్మెస్ చైర్మన్ తిప్పని లింగన్న, పార్టీ మండల అధ్యక్షుడు చుంచు చిన్నయ్య, ఉపాధ్యక్షుడు అంకతి రమేశ్, డీసీఎమ్మెస్ మాజీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, తిమ్మపూర్ మాజీ సర్పంచ్ బియ్యాల సుధాకర్, నాయకులు కారుకూరి సత్తయ్య, వెంకటేశ్ పాల్గొన్నారు.



పాతమంచిర్యాలలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే పెద్ద కుమారుడు రంజిత్‌కుమార్



లక్షెట్టిపేట : పార్టీలో చేరిన యువకులతో విజిత్‌రావు



దండేపల్లి : విజిత్‌రావు సమక్షంలో పార్టీలో చేరుతున్న రెబ్బెన్‌పెల్లి యువకులు



దండేపల్లి: పాతమామిడిపెల్లిలో మాట్లాడుతున్న విజిత్‌రావు.

## ఖానాపూర్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు ఖాయం

- ఎమ్మెల్సీ దండే విఠల్



జన్నారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ దండే విఠల్

జన్నారం, నవంబర్ 23 : ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్‌నాయక్ గెలుపు ఖాయమని ఎమ్మెల్సీ దండె విఠల్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధితో పాటుగా ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు, ప్రస్తుతం బీఆర్ఎస్ రాష్ట్ర సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలకు ప్రజలందరూ ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీ కారుగుర్తుకు భారీగా ఓట్లు వేసి జాన్సన్ నాయక్‌ను గెలిపించి, రాష్ట్రంలో మూడోసారి కేసీఆర్ సీఎం కావడం తథ్యమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుర్రం రాజారాంరెడ్డి, జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్, ఎంపీపీ మాదాడి సరోజన, రవీందర్‌రావు, జిల్లా అధికార ప్రతినిధి సిటిమల భరత్‌కుమార్, పొనకల్ సింగిల్‌విండో చైర్మన్ శీలం రమేశ్, కో ఆప్షన్ సభ్యులు మున్వర్‌అలీ ఖాన్, డాన్ శ్రీను, వోలాల నర్సగౌడ్, అల్లం సతీశ్, రాగుల శంకర్ పాల్గొన్నారు.

**పలు గ్రామాల్లో నాయకులు, కార్యకర్తల ప్రచారం..**



జన్నారంలో ప్రచారం చేస్తున్న నాయకులు

ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్‌నాయక్ గెలుపు కోసం మండలంలోని పొనకల్, జన్నారం, కలమడుగు, ఇందన్‌పెల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్, ఎంపీపీ మాదాడి సరోజన, జిల్లాఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు మహ్మద్ రియాజొద్దీన్, సర్పంచ్‌లు జక్కు భూమేశ్, యాదగిరి కార్తిక్ రావు ఇంటింటికీ తిరుగుతూ ఎన్నిల ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుర్రం రాజారాంరెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు మున్వర్‌అలీఖాన్, జిల్లా అధికార ప్రతినిధి సిటిమల భరత్‌కుమార్, కేవ నర్సింలు, బాలసాని శ్రీనివాస్‌గౌడ్, సురేశ్, జంగ సంతోష్, నర్సయ్య, ఇసామొద్దీన్, రవి, దాసరి శ్రీనివాస్, లెక్కల మల్లయ్య, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వివాహిత ఆత్మ హత్య

- భర్త, అత్త, మామ హత్య చేశారని బంధువుల ఆరోపణ

లక్షెట్టిపేట, నవంబర్ 23: లక్షెట్టిపేటలోని మోదెల గ్రామానికి చెందిన ఈర్ల స్వప్న(23) గురువారం ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నది. భర్త, అత్త, మామలే హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారని మృతురాలి కుటుంబ సభ్యులు, బంధువులు ఆరోపించారు.ఎస్ఐ లక్ష్మణ్, కుటుంబ సభ్యులు తెలిపిన మేరకు స్వప్న మోదెల గ్రామానికి చెందిన మెట్టుపల్లి శ్రీధర్‌ను రెండేళ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకుంది. వీళ్లకు ఏడాది వయస్సు గల పాప కూడా ఉంది. ఇద్దరివి వేరు వేరు కులాలు కావడంతో పెండ్లి జరిగిన నాటి నుంచి స్వప్నను భర్త శ్రీధర్‌తో పాటు అత్తమామలు మెట్టుపల్లి శంకరయ్య, భాగ్యలక్ష్మి రూ.5లక్షల కట్నం తేవాలని వేధించేవారని తెలిపారు. పలు మార్లు పెద్ద మనుషులు నచ్చజెప్పారు. గురువారం సాయంత్రం స్వప్న తల్లికి ఫోన్ చేసి తన భర్త మళ్లీ కొడుతున్నాడని చెప్పింది. రాత్రి రెండు గంటల సమయంలో భర్త శ్రీధర్ ఫోన్ చేసి స్వప్న ఉరి వేసుకుని చనిపోయిందని మృతదేహం లక్షెట్టిపేట ప్రభుత్వ దవాఖానకు తరలించినట్లు తల్లి మంగమ్మకు చెప్పారు. తన కూతురు మృతికి భర్త అత్త మామలే కారణమని మృతురాలి తల్లి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకుని డిప్యూటీ ఎమ్మార్వో మాధవి సమక్షంలో పంచనామా నిర్వహించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. దవాఖానలో మృతదేహాన్ని మంచిర్యాల ఏసీపీ తిరుపతిరెడ్డి, లక్షెట్టిపేట సీఐ కృష్ణ పరిశీలించారు.

## దండేపల్లి విద్యార్థికి బంగారు పతకం

దండేపల్లి, నవంబర్23:14వ జాతీయ గ్రామీణ క్రికెట్ క్రీడా పోటీల్లో భాగంగా దండేపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థి పర్నంది రోహిత్ బంగారు పతకం సాధించారు.ఈ పోటీలు గోవాలో జరిగాయి. బంగారు పతకం సాధించిన రోహిత్ నేపాల్‌లో జరగబోయే పోటీల్లో పాల్గొంటాడు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో హెచ్‌ఎం బీసగోని శంకర్‌గౌడ్, ఎస్ఎంసీ చైర్మన్ ఎనగందుల సత్యం, ఉపాధ్యాయులు అభినందించారు.